


# హైదరాబాద్ వార్త

## గణేష్ నిమజ్జనానికి 73 బేబీపాండ్స్

### -జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి



**హైదరాబాద్, సెప్టెంబరు 6,ప్రభాతవార్త:** గణేష్‌నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా హైదరాబాద్‌ల ప్రజలకు అందుబాటులో నిమజ్జనం చేయడానికి వీలుగా 73లొకేషన్లలో వివిధ రకాల పాండ్‌లను జిహెచ్ఎంసి సిద్ధం చేసినట్లు కమిషనర్ అమ్రపాలి తెలిపారు. నగర వ్యాప్తంగా 73పాండ్‌లలో 27 బేబీ పాండ్స్, 24పోర్టబుల్, 22ఎస్కలేటర్ పాండ్స్ ఏర్పాటు చేశామన్నారు. అందులో పెద్దపెద్ద విగ్రహాలు కాకుండా 2ఫీట్ల నుంచి 5ఫీట్ల చిన్నవిగ్రహాలు నిమజ్జనం చేయడానికి వీలుగా ఏర్పాటు చేశామన్నారు. కాగా గణపతి ఉత్సవాలను పురస్కరించుకుని పర్యావరణ రహితమైన గణనాథుల పూజకోసం జిహెచ్ఎంసి ప్రత్యేకంగా మట్టితో ఏర్పాటు చేసిన మూడులక్షల పదివేల విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేసింది. ఇక మండపాల నుంచి గణనాధులను నిమజ్జనానికి తీసుకువెళ్లే మార్గాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా చెట్ల కొమ్మలను తొలగించడం రోడ్లపై ఏర్పడ్డ గుంతలను పూడ్చివేసి సరైన విధంగా గణేష్ శోభాయాత్ర జరిగేందుకు జిహెచ్ఎంసి ఏర్పాటు చేసింది. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో అన్నివీధుల్లో వీధిదీపాలు వెలిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ...శానిటేషన్ నిర్వాహణపై కూడా శ్రద్ధ పెట్టాలని జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి కాట ఆయా విభాగాల అధికారులకు సూచించారు. శోభాయాత్ర సందర్భంగా ప్రధాన రోడ్లలో నిత్యం శానిటేషన్ పరిరక్షించేలా ప్రతికిలోమీటర్‌కు ఒక టీం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోన్నుట్లు తెలిపారు.నిమజ్జనం జరిగే ప్రదేశాలల్లో అన్ని వసతులు,సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వీధిలైట్లు, త్రాగునీరు , మొబైల్ టాయిలెట్స్, క్రేన్‌లను ఏర్పాటు చేశారు. నిమజ్జనం చేసిన విగ్రహాలను అలాగే పూజా సామాగ్రి వెంటనే తొలగించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు.

# ఓం గణేశాయనమః

## -నవరాత్రులకు నగరం ముస్తాబు -కిటకిటలాడుతున్న మార్కెట్లు

## -గతేడాదితో పోలిస్తే పెరిగిన ధరలు -మట్టివిగ్రహాలకూ ఆదరణ





**హైదరాబాద్, సెప్టెంబరు 6,ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలకు భాగ్యనగరం ముస్తాబవుతుంది. నేటి నుంచి పదకొండు రోజులపాటు అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా జరిగే ఉత్సవాలను ప్రారంభించుకునేందుకు మండప నిర్వాహకులు ఏర్పాట్లు చేయగా..మూడో రోజు నుంచి ప్రారంభమయ్యే నిమజ్జనోత్సవానికి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.నగరంలోని పలుప్రాంతాల నుంచి ఇప్పటికే నిర్వాహకులు ముందుగానే విగ్రహాలను తరలించి కమ్యూనిటీ హాళ్లు, అపార్ట్‌మెంట్లు, సెల్లార్‌లో ఏర్పాటుకు సిద్ధం చేసుకున్నారు. అందుకు ఖర్చుకు వెనకాడకుండా మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఓవైపు మండపాలను సుందరంగా ముస్తాబు చేస్తూనే ధూల్‌పేట్, శివారల్లోని బాలానగర్,ఉప్పల్, మూసాపేట్, ఆటోనగర్ ప్రాంతాల నుంచి వినాయకులను తరలిస్తున్నారు. అంతే కాకుండా విగ్రహాలు, మండపాలకు కావాల్సిన సామాగ్రిని అక్కడే కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. కొనుగోలు చేసిన విగ్రహాలను ట్రాలీల్లోకి ఎక్కించేందుకు కొన్ని ప్రాంతాల్లో వ్యాపారులు ప్రత్యేకంగా క్రెయిన్‌లను కూడా ఏర్పాటు చేశారు. దీంతో అటుకొనుగోలు దారులు,ఇటు వ్యాపారులతో ఆయా ప్రాంతాలలో సందడి నెలకొంది.

### పెరిగిన రేట్లు..

గతేడాదితో పోలిస్తే ఈఏడాదికూడా వి గ్రహాల రేట్లు పెరిగాయి. దీంతో కొనుగోలు చేసేందుకు భక్తులు వెనకడుగువేస్తున్నారు, ఇంటి నుంచి బయలుదేరేముందు 12ఫీట్లు ఎత్తుగల వినాయకుడిని కొనుగోలు చేద్దామనుకున్నవారు 7నుంచి9 ఫీట్లు ఎత్తుగల విగ్రహాన్ని కొనుగోలు చేశారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత విగ్రహాలు రేట్లు రుగుతూనే వస్తున్నాయి అలాగే ముడిసరుకు,రంగులు, పెట్రోల్‌రేట్లు వంటివికూడా రేట్ల పెంపుకు కారణమవుతన్నాయని ఆటోనగర్‌లోని విగ్రహాల వ్యాపారి శక్తి బబ్లూ తెలిపారు. ఒక్కో విగ్రహంపై సగటున 2నుంచి 4వేలవరకు పెరిగినట్లు తెలుపుతున్నారు.

### మట్టి వినాయకులకు పెరిగిన ప్రాధాన్యత..

రంగురంగుల వినాయకుల స్థానంలో మట్టివినాయకును ప్రతిష్టించి పూజించేందుకు నగర వాసులు ఆసక్తి చూపుతున్నారు. మట్టితో తయారు చేసే విగ్రహాలు చెరువుల్లో,కాలువల్లో,నదుల్లో నిమజ్జనం చేసినా ఎటువంటి హానీ ఉండదు. ఇదే రసాయనాలతో విగ్రహాలు పర్యావరణానికి ఎంతో ఎంతో హాని చేస్తాయి. ఈనేపథ్యంలో వ్యాపారులు మట్టి విగ్రహాలు ప్రత్యేకంగా తయారు చేయించి విక్రయించారు. మార్కెట్‌లో మట్టి వినాయకులు ప్రతియేటా పెరుగుతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. పెద్దమండపాల్లోనూ పర్యావరణ హితంగా ఉండేలా మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజలు చేసేందుకు నగరంలోని చాలా మంది ఆసక్తి కనబరుస్తున్నారు.

## ఐటి కారిడార్‌లో చెరువులను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

### -ఆక్రమ నిర్మాణాలపై ఆరా

### -కబ్జాదారులపై కమిషనర్‌కు స్థానికుల ఫిర్యాదు



భగీరథ చెరువును పరిశీలిస్తున్న హైడ్రా కమీషనర్ రంగనాథ్

**గచ్చిబౌలి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువుల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా దృష్టి ఐటి కారిడార్ మీద సారించింది. గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని పలు చెరువులను శుక్రవారం హైడ్రా కమీషనర్ ఏవి.రంగనాథ్ పరిశీలించారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని నానక్‌రాంగూడలో గల భగీరథ చెరువు, రంగ్‌లాల్ కుంటలను అధికారులతో కలిసి శుక్రవారం రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు విస్తీర్ణం, చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలపై ఆరా తీసిన రంగనాథ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని ఔటర్ రింగురోడ్డుకు ఆనుకొని భగీరథ చెరువు ఉంది. రంగారెడ్డి జిల్లా పరిధిలోని రెండు మండలాల్లో గల మూడు గ్రామాలను కలుపుతూ చెరువు సువిశాలంగా ఉంటుంది. శేరిలింగంపల్లి మండల పరిధిలోని నానక్‌రాంగూడ సర్వే నెంబరు 150,151లతో పాటు ఖాజాగూడ సర్వే నెంబరు 163, రాజేంద్రనగర్ మండల పరిధిలోని పుప్పాలగూడ సర్వే నెంబరు 450, 451లను కలుపుకొని మొత్తం 54 ఎకరాల్లో చెరువు ఉంది. ఈ చెరువు ఎఫ్‌టిఎల్ పరిధి మరింత విస్తరించి ఉంది. కాగా భగీరథ చెరువులో గతకొన్ని రోజులుగా ఆక్రమణలు కొనసాగుతుండడం, ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లను ఆక్రమించి కొంతమంది నిర్మాణాలు చేపడుతున్న విషయాన్ని స్థానికులు హైడ్రా కమీషనర్ రంగనాథ్‌కు పిర్యాదు చేశారు. భగీరథ చెరువును ఆనుకొని ఓ బడా నిర్మాణ సంస్థ చేపట్టిన బహుళ అంతస్థుల నిర్మాణాలు చెరువు బఫర్ జోన్ పరిధిలో ఉన్నాయని పలువురు స్థానికులు ఈ సందర్భంగా రంగనాథ్‌కు పిర్యాదు చేయడంతో సదరు ప్రాంతాన్ని పరిశీలించారు. దీంతో పాటు నానక్‌రాంగూడ సర్వే నెంబరు 106లోని రంగ్‌లాల్ కుంట 2.28 ఎకరాల్లో ఉండగా, ఎఫ్‌టిఎల్‌తో కలుపుకొని చెరువు విస్తీర్ణం 5.36 ఎకరాలుగా ఉంది. కాగా ప్రస్తుతం ఈ చెరువు మూడో వంతు ఆక్రమణకు గురై చిన్న కుంటను తలపిస్తుంది. రంగ్‌లాల్ కుంట ఆక్రమణలపై పిర్యాదులు అందుకున్న రంగనాథ్ శుక్రవారం చెరువును పరిశీలించారు. చెరువును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు, ప్రస్తుతం కొనసాగుతున్న కట్టడాలు, ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న చెరువు ఎఫ్‌టిఎల్, శిఖం స్థలాలను గమనించారు. ఈ సందర్భంగా రెండు చెరువుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐటి కారిడార్‌లో భూగర్భ జలాలను కాపాడుతున్న చెరువుల్లో ఆక్రమణలను సహించేది లేదని, త్వరలోనే ఆక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని ఆయన స్థానికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైడ్రా కమీషనర్ రంగనాథ్‌తో పాటు అధికారులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.


### మహిళా మంత్రికి ఫోన్‌చేసి అసభ్యంగా మాట్లాడిన వ్యక్తిపై కేసు నమోదు..

**పంజగుట్ట, సెప్టెంబర్6 ప్రభాతవార్త:** ఓ మహిళా మంత్రికి ఫోన్‌చేసి అసభ్యంగా మాట్లాడిన వ్యక్తిపై పంజగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 4 వ తేదీన రాష్ట్రమంత్రి సీతక్క ప్రజాభవన్‌లోని తన ఇంటిలో ఉండగా ఆమె సెల్‌ఫోన్‌కు సాయంత్ర 4 గంటల సమయంలో మూడుసార్లు గుర్తు తెలియని సెల్ నంబర్ నుండి ఫోన్ వచ్చింది.ఫోన్ చేసిన వ్యక్తి మంత్రితో అసభ్యకరంగా మాట్లాడారు.దీంతో మంత్రి సీతక్క సహాయకుడు శ్రీను పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ మేరకు 79 బిఎన్ఎస్ యాక్ట్ క్రిద కేసు నమోదు చేసుకుని నిందితుని వివరాలు సేకరించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.




## ఖైరతాబాద్ బడా గణేష్ ప్రతిష్టాపన

### -నేటి నుంచి 10 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు



ఖైరతాబాద్ గణేష్ ప్రతిష్టాపన, పూజాధికాలను పురస్కరించుకుని విధించిన ట్రాఫిక్ ఆంక్షలు.

**హైదరాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

నగరంలో పురాతనమైనది, పెద్దదిగా పిలువబడుతున్న ఖైరతాబాద్ గణేషుడి విగ్రహ ప్రతిష్టపన, పూజాధికాలు శనివారం ఉదయం లాంఛనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఈ విగ్రహం నిమజ్జనం అయ్యే వరకు అంటే ఈ నెల 17వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి రాత్రి పూజాధికాలు పూర్తయ్యే వరకు పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి.


1. ఖైరతాబాద్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి మింట్ కాంపౌండ్ వైపు వచ్చే వాహనాలను నిరాంకారి జంక్షన్ వైపు మళ్లిస్తారు.
2. టెలిఫోన్ భవన్ నుంచి రాజ్‌ధూత్ మార్గం గుండా ఖైరతాబాద్ గణేష్ విగ్రహం వైపు వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.
3. మింట్ కాంపౌండ్ నుంచి ఐ మాక్స్ వైపు వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ జంక్షన్ వైపు మళ్లిస్తారు.
4. నెక్లెస్ రోటరి నుంచి మింట్ కాంపౌండ్ వైపు వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ జంక్షన్ వైపు మళ్లిస్తారు.
5. ఖైరతాబాద్ పోస్టాఫీస్ నుంచి ఖైరతాబాద్ రైల్వే స్టేషన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను ఓల్డ్ సైఫాబాద్ పోలీసు స్టేషన్ వైపు మళ్లిస్తారు.

కాగా ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహం వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు నిత్యం పూజాధికాలు జరిగే వీలుండడంతో భక్తుల సందడి నేపథ్యంలో ఖైరతాబాద్ జంక్షన్, షాదాన్ కాలేజి, నిరంకారి చౌరస్తా, ఓల్డ్ సైఫాబాద్ పిఎస్, మింట్ కాంపౌండ్, నెక్లెస్ రోటరీ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు వుండే వీలుందని పోలీసులు హెచ్చరించారు. మరోవైపు ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహం వద్ద పూజాధికాల కోసం వచ్చే సందర్శకుల వాహనాల కోసం ఐ మాక్స్ థియేటర్, ఎన్టీఆర్ గార్డెన్ ప్రాంతాలలో పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సొంత వాహనాలలో ఖైరతాబాద్ బడా గణేష్‌ను సందర్శించేందుకు వచ్చే వారు నెక్లెస్ రోటరీ మార్గం నుంచి రావాలని పోలీసులు కోరారు. ట్రాఫిక్ ఆంక్షల సమయంలో ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు చెబుతున్నారు.

## నిండుకుండల్లా మారిన జంట జలాశయాలు

### - మరో రెండు అడుగుల నీరు వస్తే గేట్లు ఎత్తనున్న అధికారులు

### - లోతట్టు ప్రాంత ప్రజలకు హైఅలర్ట్ ...



నిండు కుండలా కనిపిస్తున్న గండిపేట జలాశయం దృశ్యం

**నార్సింగి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరానికి దశాబ్దాల తరబడి తాగునీటిని అందిస్తున్న జంట జలాశయాలు(గండిపేట+హిమాయత్‌సాగర్)లు నిండుకుండల్లా మారాయి. బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న జలాశయాలు, నదులు, భారీ ప్రాజెక్టులన్నీ నిడిపోయి, గేట్లు ఎత్తారు. కానీ జంట జలాశయాలలోకి మాత్రం ఆశించిన స్థాయిలో వరద నీరు వచ్చి చేరడం లేదు. దీనికి ప్రధాన కారణం ఎగువ ప్రాంతాలైనా వికారాబాద్, మొమిన్‌పేట, శంకర్‌పల్లి, షాబాద్, చేవెళ్ల, మొయినాబాద్, శంషాబాద్ మండలాల్లో వరద నీటి కాలువలను మళ్లించడం, వెంచర్లు చేయడం, కబ్జాలు చేయడమేనన్న వాదనలు వినిపిస్తున్నాయి. వందేళ్ల క్రితం ఏర్పాటు చేసిన బూల్కాపూర్ నాలా ఎక్కడికక్కడ కబ్జాల చెరలో చిక్కి శల్యమయింది. కొన్ని గ్రామాలలో కుంచించుకుపోగా, మరికొన్ని గ్రామాల్లో ఆనవాలు కూడా కనిపించడం లేదు. వెంచర్ల ఏర్పాటు కారణంగా నీటిని మరోవైపు మళ్లించడం వలన కూడా ఎన్ని భారీ వర్షాలు కురిసినా ఆశించిన మేరకు జంట జలాశయాలలోకి వరద నీరు రావడం లేదు. హైడ్రా జలాశయాల పరిరక్షణకు తీసుకుంటున్న నిర్ణయాలు, చర్యలు చాలా బాగున్నాయంటూ గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జల సిరులతో కళకళలాడే చెరువులు, కుంటలన్నీ రాజకీయ నాయకులు, బడా రియాల్టర్లు, అవినీతి అధికారుల కారణంగా ఏటేటా తగ్గిపోతూ వస్తున్నాయి. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గండిపేట జలాశయంలోకి ఏడున్నర అడుగులు, హిమాయత్ సాగర్‌లోకి 6.అడుగుల కొత్త నీరు వచ్చి చేరింది. గండిపేట మరో 2. అడుగుల నీరు, హిమాయత్ సాగర్ మరో 2.5.అడుగుల నీరు వస్తే పూర్తిగా నిండిపోతాయి. జల మండలి అధికారులు గత జనవరి నుంచి హైదరాబాద్ ప్రజలకు ఈ జంట జలాశయాల నుంచే తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

**జలాశయాలు పరిశీలించిన మంత్రి, కలెక్టర్**

జంట జలాశయాలు మరో రెండు అడుగుల నీరు వస్తే పూర్తిస్థాయిలో నిండుతాయి. దీంతో గేట్లు ఎత్తేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర మంత్రి పొన్న ప్రభాకర్, కలెక్టర్ శశాంకలు జల మండలి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. గండిపేట, మంచిరేవుల, నార్సింగి, ఇబ్రహీంభాగ్, కిస్మత్‌పూర్, బండ్లగూడ, హైదర్‌గూడ, లంగర్‌హౌస్, అత్తాపూర్, కార్వాన్ ప్రాంతాలలోని ప్రజలకు జంట జలాశయాల గేట్లు ఎత్తే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరికలు జారీ చేసినట్లు జల మండలి అధికారులు తెలిపారు. గేట్లు సులభంగా ఎత్తేందుకు వీలుగా జల మండలి సిబ్బంది జలాశయాల గేట్లకు గ్రీసు, ఆయిల్ పట్టించారు. భారీ వర్షాలు కురిస్తే శనివారం కానీ, ఆదివారం కానీ జంట జలాశయాల గేట్లు ఎత్తడం ఖాయంగా కనిపిస్తుంది.

**జలాశయాల లెవల్స్ తెలిపే పట్టిక :**

| జలాశయం పేరు : | పూర్తిమట్టం | 30.ఆగస్టు | 1.సెప్టెంబర్ | 6.సెప్టెంబర్ | టిఎంసిలు | ఇన్‌ఫ్లో |
|---|---|---|---|---|---|---|
| గండిపేట : | 1790.00 | 1780 | 1782.60 | 1787.80 | 3.90 | 2000 |
| హిమాయత్ సాగర్ : | 1763.50 | 1755 | 1756.75 | 1761.00 | 2.970 | 1500 |

## వార్త కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ మారేడ్‌పల్లి మండలం మహేంద్రహిల్స్‌లోని సర్వే నెం 844బై 1లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భవనం పట్టించుకోలేని బీసీ వెల్ఫేర్ అధికారులు అనే శిర్షకతో వార్త దినపత్రికలో ఈ నెల 3వ తేదీన ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆ స్థలంపై పలు వివరాలను వెల్లడించారు. 2006 సంవత్సరంలో బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌ను నిర్మించేందుకు 2 వేల చదరపు గజాల స్థలాన్ని 2007 అక్టోబర్ 20వ తేదీన డిప్యూటీ తహశీల్దార్ పంచనామ జరిపి బీసీ వెల్ఫేర్‌కు అప్పగించారు. 2008లో సికింద్రాబాద్, సనత్ నగర్ నియోజకవర్గాల బీసీ బాలికల హాస్టల్ నిర్మాణం కోసం ఒక్కొక్క హాస్టల్‌కు 25 లక్షల చొప్పున 50 లక్షల రూపాయల వ్యయంతో మత్స్యశాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఆధీనంలో నిర్మించడం జరిగింది. అట్టి భవనాన్ని ఆక్రమించుకున్న సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆక్రమణ డబ్ల్యూపి నెం 21772 బై 2018 స్టార్ ఇండియా కాంట్రాక్టర్ కోర్టులో ఫిటీషన్ దాఖలు చేయడంతో కేసు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు.

**కబ్జాకు గురైన బిసీ హాస్టల్ భవనాన్ని సందర్శించిన అధికారులు . .**

సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లో 2 వేల చదరపు గజాల విస్తీర్ణంలో 17 సంవత్సరాల క్రితం నిర్మించిన బీసీ హాస్టల్ ప్రభుత్వ భవనం ఆక్రమణకు గురైనట్లు వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి హైదరాబాద్ జిల్లా బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి నీరజా రెడ్డి శుక్రవారం అక్రమణకు గురైన భవనాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు యశోధ, షభానా, తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**

మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని కాలనీలలో డ్రైనేజీ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మరి రాజశేఖం "రెడ్డి తెలిపారు. శుక్రవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్‌లో రూ. 48 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రామ యాదవ్, మున్సిపల్ అధికారులతో కలిసి పనులను పరివేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న వర్షాలకు వాణి నగర్ ప్రాంతంలో వర్షపు నీరు రోడ్లపై నిలిచి ప్రజలకు ఇబ్బందులు కలుగుతుందన్నారు ఈ బాక్స్ ఈ బాక్స్ డ్రైనేజీ నిర్మాణంతో శాశ్వతంగా డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుందన్నారు పెండింగ్ పనులన్నింటినీ అతి త్వరలో పూర్తి చేస్తామన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో డ్రైనేజీ రోడ్లు వీధి దీపాలు తదితర సదుపాయాలన్నీ పూర్తి చేస్తామన్నారు. అధికారులు అభివృద్ధి పనులు నాణ్యత పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ ఏఈ దివ్య జ్యోతి నాయకులు రాము యాదవ్ వెంకన్న కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ల సంక్షేమమే లక్ష్యం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కుషాయిగూడ, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**

సీనియర్ సిటిజన్ కార్యాలయం ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్‌లోని లక్ష్మీపురం కాలనీలో సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి గతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీనియర్ సిటిజన్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్‌కి ఈ కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి కాలనీ అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ప్రేమ్ కుమార్



**మల్కాజ్‌గిరి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కోరారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని పివిఎన్ కాలనీలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. కాలనీలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలనే ఏర్పాటు చేయాలని కోరారు. రోజురోజుకి కాలుష్యం పెరిగిపోతుందని చెరువులు కలుషితమవుతున్నాయని మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని భక్తులు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాబు సత్యనారాయణ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించండి : కార్పొరేటర్ చేతన



**ఉప్పల్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**

వినాయక చవితి ఉత్సవాలు ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాలతో చేసుకోవాలని, మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం హబ్సిగూడ డివిజన్ పరిధిలో పలువురికి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మట్టి గణపతి-మహాగణపతి అని మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు ఉత్సవాలు శాంతియుతంగా చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రవీణ్,రంగరవి, భరత్ జీ,బానోత్ రమేష్ నాయక్,సాదినేని గీత,కోండేరు స్రవంతి,లక్ష్మి కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులనే పూజించాలి

**వనస్థలిపురం, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**



పర్యావరణ పరిరక్షణకు మట్టితో చేసిన గణపతులను పూజించాలని బి.ఎన్. రెడ్డి.నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఎన్. జి.ఓ. కాలనిలో గలా జి.ఎచ్.ఎం. సి. వార్డు కార్యాలయంలో శుక్రవారం కాలనీ వాసులు మట్టి గణపతి విగ్రహాలను జి.ఎచ్.ఎమ్. డి.ఈ.నీలిమ తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గణేష్ మండపాల లో నిర్వాహకులు మట్టి గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజించాన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకరయ్య గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి,జైపాల్ రెడ్డి, రవిశంకర్, నర్సింహ రెడ్డి, శివ శంకర గౌడ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు వాడండి

మల్కాజ్‌గిరి డీసీపీ పద్మజ




**కుషాయిగూడ, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**

పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి వినాయకులను వినియోగించాలని మల్కాజ్గిరి డిసిపి పద్మజా పేర్కొన్నారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని కాప్రా మాజీ కార్పొరేటర్, లయన్స్ ఆసుపత్రి చైర్మన్ కొత్త రామారావు ఆధ్వర్యంలో ఆమెకు మట్టి గణపతిని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా ఘనంగా నీటి కాలుష్యం లేకుండా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా తిరుపతి ప్రసాదాన్ని మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ డివిజన్ -2 ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి అందచెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి జె ఆర్ కాలనీ ప్రెసిడెంట్ ఎస్ ఏ రహీమ్, లచ్చిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజించాలి

కార్పొరేటర్ బన్నాల గీత



**ఉప్పల్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**

పర్యావరణాన్ని పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలే పూజించాలని చిలకనగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం వార్డు కార్యాలయంలో పలువురు కాలనీ ప్రతినిధులకు ఉచిత మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించడమే శ్రేయస్కరమని, ప్రకృతి వరప్రసాదమైన మట్టితో చేసిన విగ్రహాలనే ఉపయోగించాలని కోరారు. మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణ సమతుల్యతను కాపాడుదామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్, చేర్యాల శ్రీనివాస్, బాణాల నారాయణరెడ్డి, రామాంజనేయులు,రవీందర్ గౌడ్,ఎండి హనీఫ్, బాలకృష్ణ, శ్యామ్, పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ



**నేరేడ్‌మెట్, అక్టోబర్ 6 (ప్రభాతవార్త) :**

పదవిలో ఉన్నా లేకున్నా ప్రజాసేవనే తన కర్తవ్యం అని మాజీ మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మల్కాజిగిరి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. వినాయక చవితిని పురస్కరించుకొని సఫిల్ గూడ, బండ చెరువు ప్రాంతాలలో వినాయక నిమజ్జనం ఘాట్‌లను పరిశీలించారు. మల్కాజ్‌గిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్‌మెట్‌లో మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవిలో ఉన్నా లేకున్నా తాను అహర్నిశలు ప్రజాసేవలో ఉంటానని పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గం ప్రజలు తమ గుండెకాయ లాంటివారని ఎప్పుడు వారికి సమస్య వచ్చిన వెంటనే అందుబాటులో ఉండి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి బ్లాకు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జీఎన్‌వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్ ధర్మేష్ యాదవ్, జీడి సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, వైనల ప్రవీణ్, సయ్యద్ మబ్బు, ఫరీద్, మహేందర్ గౌడ్, నరేందర్ గౌడ్ రాందాస్ సంతోష్ కావలి శ్రీనివాస్ సానాది శంకర్ బాలరాజు యాదవ్ అగమయ్య, బాబు, సత్యనారాయణ, భాను ప్రకాష్ యాదవ్ సంపత్ యాదవ్, కన్నా ధరణి కుమార్ మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ప్రతిమల పంపిణీ : కార్పొరేటర్ శ్రీవాణి

**ఉప్పల్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**



రామంతపూర్ డివిజన్ వార్డు ఆఫీసులో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు శుక్రవారం వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని వినాయక పండుగ సందర్భంగా మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడిని పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, కందకట్ల దయానంద రెడ్డి, వేముల తిరుపతయ్య, సువర్ణసిండే, మరియు కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా పోలీసులకు మట్టి గణపతులను అందించిన సీఐ సందీప్ కుమార్



**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**

పర్యావరణ పరిరక్షణకు ఏకో గణపతులను విధిగా వాడాలని ఇన్‌స్పెక్టర్ సందీప్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నేరేడ్‌మెంట్ పోలీస్ స్టేషన్ నందు మహిళా ఆఫీసర్లకు మట్టి వినాయకుని ఇవ్వడం జరిగిందని తెలిపారు. అందరూ కూడా మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మీడియా మిత్రులకు, నేరేడ్‌మెంట్ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## మట్టి వినాయకులను తయారు చేసిన డిగ్రీ కళాశాల విద్యార్థులు



**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**

వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి గణపతులకు పూజలు అందించాలి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీ రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరిలో శుక్రవారం ఎన్ఎస్ఎస్, ఎకో క్లబ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులచే మట్టి వినాయకులను తయారు చేయించడం జరిగింది అని పేర్కొన్నారు. వినాయక చవితి పండుగ పర్యావరణ హితవరియని, భాద్రపద మాసం వరకు కురిసిన వర్షాల వల్ల చెరువులలో మట్టి పేరుకు పోతుందని, బంక మన్నుతో వినాయకులను తయారు చేయడం వల్ల చెరువులు పూడిక తీసినట్లౌతుందని, వినాయక పూజకు ఉపయోగించే పత్రితో సహా పండుగ చివరి రోజు తిరిగి చెరువులలో నిమజ్జనం చేయడం వల్ల ఆ పత్రిలో ఉన్న ఔషధ గుణాలు వల్ల చెరువు నీరు స్వచ్ఛంగా మారుతుందని అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. సంగి రమేష్ మాట్లాడుతూ హిందువుల పండుగలన్నింటి వెనుక సైన్స్ ఉంటుందని, ఆ కారణాలను అర్థం చేసుకుని మనం పడుగలను చేసుకోవాలని, అనవసర ఆర్భాటాలకు వెళ్ళకుండా పర్యావరణ హితంగా ఉంటూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సందేశాన్నందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్లు డా.జగన్,డా. ప్రదీప్, డా.హరిత కళాశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ తరలించాలంటూ హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**

డంపింగ్ యార్డును తరలించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు జవహర్ నగర్ జేఏసీ నాయకులు వినతి పత్రం అందించారు. డంపింగ్ యార్డ్ వల్ల చెరువులు కలుషితం కావడం, వాతావరణం గాలి, వ్యవసాయ భూములు, పంట భూములు కలుషితమై చేపలు పశువులు చనిపోతున్నాయని, లెగసీ డంప్‌ను బయోమైనింగ్ చేయడం గురించి వివరాలతో కూడిన ఎన్ జి టి ఆర్డర్స్ నిబుక్‌లెట్‌ను అందజేయడం జరిగిందన్నారు. పిసిబి, సిపిసిబి నిర్లక్ష్యాన్ని కూడా వినతి పత్రంలో తెలిపామని కమిషనర్‌కు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ త్వరలోనే డంపింగ్ యార్డును సందర్శించి అక్కడ ఉన్న చెరువులు కాలువలు, భూగర్భ జలాల కలుషితం గురించి పరిశీలన చేస్తామని పేర్కొన్నారు. అక్కడ ఉన్న పరిస్థితులను పర్యవేక్షించి త్వరలోనే తగు చర్యలు తీసుకొని జేఏసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ బి శంకర్ నారాయణన్, రంగుల శంకర్ నేత, సంజీవరెడ్డి, శ్రీధర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథుడికి సింహాసనం సమర్పణ



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**

ఆర్కేపురం డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలో సద్గురు సాయినాథ మందిరంలో కొలువైన సాయినాథునికి సింహాసనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి దంపతులను శ్రీ సమర్ధ సద్గురు సాయినాథ మందిరం కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యస్.రఘువీర్, దయాకర్ రెడ్డి, కృష్ణారావు, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్, రీతూ, సునీలా, సుధా, అన్నపూర్ణ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి : అబ్రార్

**మలక్ పేట, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అజంపురా డివిజన్ ఎంఐఎం నాయకులు అబ్రార్ పేర్కొన్నారు. డివిజన్లోని పలు ప్రాంతాలలో జలమండలి సిబ్బందితో పూడికతీత పనులను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించదానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతినిత్యం వివిధ శాఖల అధికారులతో కలిసి డివిజన్ లోని పలు ప్రాంతాలలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆటవిడుపు కోసమే ప్లే గ్రౌండ్

**హయత్ నగర్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**



పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ నాల్గవ వార్డు పరిధి సాయి నగర్ కాలనీ ఫేస్-2 లో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్స్ ప్లే-గ్రౌండ్‌ను స్థానిక కౌన్సిలర్ వద్దేపల్లి విద్యావతివిజేందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. చిన్నారుల ఆటవిడుపు కోసమే చిల్డ్రన్స్ ప్లే గ్రౌండ్ ను ఏర్పాటు చేసినట్లు కౌన్సిలర్ తెలిపారు. ప్లే గ్రౌండ్‌లోని పరికరాలను పడవకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాటసింగారం సొసైటీ డైరెక్టర్ ఇటికల మహేందర్ రెడ్డి, నాయకులు గంట సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా బాలకృష్ణ రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించిన మడుపు వేణుగోపాలరావు



**తుర్కయంజాల్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**

తెలంగాణ ఉద్యమ నేత నాయకులు జిట్టా బాలకృష్ణ రెడ్డి పార్థివదేశానికి బిఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు మడుపు వేణుగోపాల్ రావు, టియుడబ్ల్యూ జె 143 నియోజకవర్గ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జిట్టా చేసిన సేవలను మడుపు వేణుగోపాల్ రావు గుర్తు చేసుకుని మాట్లాడుతూ ఉద్యమం కోసం, ప్రజల కోసం సర్వస్వం పోగొట్టుకున్న నాయకుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. రాజకీయాలలో ప్రజలను ముంచి కోట్ల రూపాయలు సంపాదించిన నాయకులను చూశాం కానీ నమ్ముకున్న ప్రజల కోసం కోట్ల రూపాయల ఆస్తులను పోగొట్టుకున్న నాయకుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి మాత్రమే. అనేక కుట్రల కారణంగా రాజకీయంగా మీరు చట్ట సభల్లోకి వెళ్ళక పోవచ్చు కానీ తెలంగాణ ఉన్నంతకాలం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు చెరుకూరి మల్లేష్, హనుమంతు సుదర్శన్, పి.రాంచందర్, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం

చౌకి రవికుమార్



**మలక్‌పేట, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దామని మలక్ పేట ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు చౌకి రవికుమార్ పేర్కొన్నారు. మలక్ పేట ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఓల్డ్ మలక్ పేటలో ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు చౌకి రవికుమార్, వార్డు కమిటీ సభ్యులు వాసులు పలువురికి ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని రక్షించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**నాచారం,సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**

మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం అని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. మట్టి గణపతులను నాచారంలోని ఐదు ప్రాంతాలలో కార్పొరేటర్ పంపిణీ చేయడం జరిగింది. హెచ్ఎంటి నగర్ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద, మెయిన్ రోడ్డు పైన ఉన్న హనుమాన్ టెంపుల్ వద్ద ఆ తర్వాత పాత మున్సిపల్ కార్యాలయం నాచారం వద్ద ఆ తర్వాత వైజయంతి టాకీస్ వద్ద అలాగే జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణకు సామాజిక బాధ్యత వహించాలి

వాటర్ వర్క్స్ ఎండి అశోక్‌రెడ్డి

**కుషాయిగూడ, సెప్టెంబర్ 06 (ప్రభాతవార్త) :**



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత వహించి పర్యావరణాన్ని కాపాడే క్రమంలో కృషి చేయాలని వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి పేర్కొన్నారు. వినాయకుని ఉత్సవాలు పురస్కరించుకొని కాప్రా మాజీ కార్పొరేటర్, లయన్స్ ఆసుపత్రి చైర్మన్ లయన్ కొత్త రామారావు ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆయనకు మట్టి విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి కాలుష్యాన్ని అరికట్టడానికి మట్టి గణపతులు ఎంతో ఉపకరిస్తాయన్నారు. మట్టి వినాయకులను విరివిగా పంచుతూ పర్యావరణ పరిరక్షణ ప్రచార బాధ్యతను నిర్వహిస్తున్న కొత్త రామారావు సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, బిజిఆర్ కాలనీ అధ్యక్షులు ఎస్ ఏ రహీం,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.